


# "మీనం..మేషం" — యస మంద్ర రామకృష్ణ

**యూ** టెల్ వన్ వర్డ్. . . హి ఈజ్. . వాజ్ హియర్ వోన్లీ. . ."

అది విన్న వాడు వెళ్ళి పోయాడు. అర్థమయి వెళ్ళాడో ఆలోచించుకోవడానికే వెళ్ళాడో. మళ్ళీ రాలేదు.

"ఒరేయ్ శేషాద్రీ. . . నీ కెన్ని మార్లు చెప్పాలిరా. ఒక మనిషిని చంపినా ఫరవాలేదు. లక్షలాది ప్రజల కుపయోగపడే లక్షణమైన భాషను చంపొద్దని. తెలీకపోతే వూరుకో రాదూ. . . మే మేదో తంటాలు పడతాం."

"ఏంటి గురూ. . . బాసో. . . బాసో అంటావు నే చెప్పిందాడి కర్థమై ఆ డెల్లి పోయాడు కదా. దట్సాల్ వోవర్. అంత ఒచ్చినోడివి ఆ ఇంగ్లీషులో అడగ్గానే బె బ్బెబ్బే అంటూంటేనే కదా గురూ నే వొచ్చి చెప్పింది. ఇట్టాగే ఆలోచించుకుంటూ కూర్చుంటే పనులు జరగవు గురూ. అసలా యెదవ గ్లామరు మన్ని నడుకోనీ లేదు మా బాబు. . . లేకపోతేనా. . ."

"గ్లామరు కాదురా. . . గ్రామరు. . ."

"ఏదోట్లే గురూ. . ."

శేషాద్రి మా బ్యాంకులో 'ప్యూను.' కాని మానేజరుకు మేనేజరు. మా మేనేజరుకూడా వాడి సలహాలు తీసుకున్న రోజులు లేకపోలేదు. ఏ వోచర్ ఎక్కడున్నదీ. దేనికి ఏ వోచరు, రాయాలి వాణ్ణడిగితే చాలు. క్షణాల మీద తీసుకొచ్చి టక్కుమని ముందర పెడతాడు. వాడు లేందే బ్యాంకు పని జరగదని కాదు. కాని వాడుంటే ఎవరూ శ్రమ పడనక్కర్లేదు. అందరి నోళ్ళలోను వాడి పేరే ఉంటుంది. బ్యాంకు వర్కింగ్ అవర్స్ మొదలైనప్పటి నుంచి. అసలంత కన్నా చెప్పుకోవలసిన విశేషం. వాడి వేషాన్ని బట్టి. . . అంటే ఆ డ్రెస్సు బట్టి వాడు ప్యూనులా కనపడతాడే కాని లేకపోతే దొర బాబే. ఏ క్లర్కూ వాడంత అందంగా, చురుగ్గా ఉండడు. వర్కింగ్ అవర్స్ అయిపోగానే వాడు వేసుకొచ్చే వేషం చూస్తే. .. చెప్పొద్దూ. . . మా కాస్త ఈర్ష్య.గానే ఉంటుంది. అందులో కష్టపడి పని చేస్తాడేమో ఒళ్ళు సమంగా బలంగా ఉంటుంది. అన్నింటికీ మించి వాడి కుండే చొరవ తెగింపు అందరికీ ఉపయోగపడుతూంటుంది. అసలు వాడు బాగా చదువుకునుంటే అందరికీ మించి పోయే

మా నాన్నగారు మంచి పట్టుదలగానే ఉన్నారు. ఒక్క సంవత్సరం లోపల పెళ్ళి చేసెయ్యాలని. ఎవరేనా గొప్ప ఉద్యోగస్థుడి కిచ్చి చెయ్యాలని ఆయన. కాని నాకూ ఆయనకు ఆ విషయంలో తగాదా వచ్చింది. అందుకనే నేను ఉద్యోగం చేస్తున్నాను."

"అందులో తగాదా పడవలసిన దేముందండీ! ఆయన ఉద్దేశం సరియైనదే కదా."

"కావచ్చు. అంద రాడపిల్లలు అలా గొప్ప ఉద్యోగస్థుల కోసమే కూర్చుంటే అటువాళ్ళు ఎగిసి పోతూంటారు. వీళ్ళకు పెళ్ళిళ్ళు కావు. నా ఉద్దేశంలో మనిషి మంచివాడై ఉండాలి. నిరుద్యోగి అయినా ఫరవాలేదు."

"ఆ... నిరుద్యోగిని చేసుకుంటారా!" నిజంగా ఆశ్చర్య పోయాను. అలా అన్న వాళ్ళ నింతవరకు చూళ్ళేదు. కనీసం అలా అన్నవాళ్ళ గురించి వినను కూడా లేదు.

"అవును. నెలకు నాలు గొందలు సంపాదించే వాడైనా పది, పదిహేను వేలు కట్నం. మరో పది వేలు పెళ్ళి ఖర్చు...అవుతుంది. ఏం ఆ డబ్బు ఒక మంచి చురుకైన నిరుద్యోగి చేతిలో పెట్టి వ్యాపారం చేయిస్తే, స్వతంత్రంగానూ బతకొచ్చు. జీవితంలో మంచి పని చేశామన్న తృప్తి ఉంటుంది. అందుకనే రెండు మూడేళ్ళు ఉద్యోగం చేసి ఆ డబ్బూ, నాన్నగారు అన్నయ్య ఇచ్చే డబ్బులు ఒక వ్యక్తి చేతిలో పెట్టి, రిజిష్టర్డు మ్యారేజీ చేసుకుని, డబ్బును సద్వినియోగ పరచాలని..."

"అబ్బ... ఎలాంటి ఆదర్శమండీ! కాని చూస్తూ చూస్తూ ఏ తల్లి దండ్రులూ అలా చెయ్యలేరండీ."

"అందుకనేగా ఆ బాధ్యత నా మీదే పెట్టుకున్నాను. నా క్వాలిటీసు మంచి వ్యక్తి కోసం చూస్తున్నాను. దేశంలో అందరికీ ఉద్యోగాలు దొరకా లన్న ఇష్టమే. అందులో అందరికీ మంచి ఉద్యోగాలే దొరకాలంటే మరీ కష్టం. మగవాళ్ళు కూడా అందమైన అమ్మాయిలే కావాలి, వాళ్ళూ బాగా సంపన్న గలిగిన వాళ్ళే కావాలి అని కూర్చుంటే ఒక్క జీవితంలో లభించవలసిన వయసంతా వృధా చేసుకుంటున్నారు. నేను తొందర పడి ఉద్యోగంలో చేరడానికి కారణంకూడా అదే. నెల నెలా నా కొచ్చే డబ్బు అలాగే జాగ్రత్త చేస్తున్నాను. నమ్మదగ్గ వ్యక్తి దొరకగానే నేను ఉద్యోగం మానేసి ఆ వ్యక్తిని జాగ్రత్తగ చూసుకుంటాను. ఇల్లాలిగా నా బాధ్యత తీసుకుంటాను."

"నిజంగా మీలాగే ఆలోచించి అందరూ ముందడుగు వేస్తే. అటు నిరుద్యోగ సమస్య, ఇటు పెళ్ళిళ్ళ సమస్య కూడా తీరిపోతుందేమో!"

"కాని చెయ్యాలి కదా! వూహలు ఎన్నైనా ఉంటాయి మనిషికి. అవి నిజం చేసే వ్యక్తులే కావా లిప్పుడు దేశానికి."

నాకు నిజంగా మతి పోతూంది. ఆడవాళ్ళంటే నా అభిప్రాయమే వేరు. వాళ్ళ ఆలోచనలు ఇంతగా ఎదిగి పోయాయని ఇప్పుడే కళ్ళారా చూస్తున్నాను. నా వూహకే...వినిపించే దానికి కళ్ళు తిరిగేటంత

> **ఇతరత్రా సుగుణాలు, అర్హతలు వున్న వ్యక్తి ఏ కొంచెం సౌందర్యంతోనైనా తృప్తి చెందుతాడు.. ఏ అర్హత లేని వాడే అప్సరసల్ని వాంఛిస్తుంటాడు.**
>
> —నివాస్

టగా వుంది. అంటే నా బుర్రలో పెల బూజు ఇంకా వదలేదన్నమాట. మనిషి సమస్యలను దగ్గరగా చూస్తూ, జరగవలసిన దాన్ని సాధించాలి. నిజంగా ఇలాటి భార్య లభించే భర్త ఎంతటి అదృష్టవంతుడు.

"అలాగని నేను ఎవరైనా సరే నన్ను మనస్పూర్తిగా ప్రేమించిన వాళ్ళ మొంటుకు వస్తే. వాళ్ళను నిర్లక్ష్యం చెయ్యను. జీవితాన్ని ఎలాగైనా చక్కగా పండించుకోవాలన్నదే నా లక్ష్యం."

నాలుగు ఐదు రోజులు నాకు సరిగ్గా నిద్ర పట్టలేదు. ఇంట్లో తెలిసి, వాళ్ళ తెచ్చే సంబంధాలు వేసారికాలు కొందన్ని ఇంట్లో వాళ్ళను వదులుకుని లీల లాంటి వాళ్ళను చేసుకున్నా తప్పక సుఖ పడొచ్చు. అయినా అందరినీ ఒప్పించి...మిగిలిన వాళ్ళను వాళ్ళ బేట పిరానను ఒప్పించి లీలనే చేసుకుంటే ముందు ఏ పని చెయ్యాలి? లీలను ఒప్పించుకోవాలా! ఇంట్లో వాళ్ళను ఒప్పించాలా! ఏ పని చెయ్యాలన్నా గ్రహపాటు కలిసి రావాలి. లేకపోతే బెడిసి కొడుతుంది. వార ఫలాలు, దిన ఫలాలు చూసుకుని మంచి రోజు నిర్ణయించుకుని సాధించాలి. నాది 'మీనం.'

* * *

"ఏమిటోయ్. రామారావ్! ఈ మధ్య అదోలా కనిపిస్తున్నావ్. సీరియస్‌గా ఉన్నావో తెలీదు. నిరాశగా ఉన్నావో తెలీదు. మొత్తానికి మునుపటిలా చురుగ్గా మాత్రం లేవు. నాతో కూడా చెప్పకూడని రహస్యమా."

"ఛ. అదేం లేదు గురూ. మనసేమీ బాగుండడం లేదు."

"అదే ఎందుకో చెప్పలేవా అంటున్నాను."

రామారావు ఇటూ అటూ చూసి అన్నాడు. "పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను గురూ!"

"భేష్. దానికంత బెంగ ఎందుకు. హాయిగా చేసేసుకో."

"అంత తేలిగ్గా జరిగి పోయేట్టయితే విచారం ఎందుకు. మొదటి జీవితం నిండా సమస్యలే. అన్నీ పరిష్కరించుకోవలసినవే. ఏది ముందో ఏది వెనకో నిర్ణయించుకోవడానికే నా వల్ల కావడం లేదు. కాలం గడిచిన కొలదీ సాధారణంగా సమస్యలు వాటంతట అవే తీరి పోతూంటాయి. కాని నా ఖర్మ ఆదేమిటో కాని. నా కుండే గొడవలు మాత్రం పెరుగుతూ వస్తున్నాయి. అందుకే మనసేమీ బాగుండడం లేదు."

"పోని అమ్మాయిని ఎవరో నిర్ణయించుకున్నావా. ఆ అమ్మాయి కిష్టమేనా?"

"నేను నిర్ణయించుకున్నా ననుకో. ఆ అమ్మాయి కూడా కాదనదు కాని ఎలా చెప్పాలన్న దొక సమస్య. తీరా ఒప్పుకోకపోతే ఏం చెయ్యాలన్న భయం. దైవానుగ్రహం కోసం అనుకూల వాతావరణం కోసం వెయిట్ చేస్తున్నా. వచ్చే జనవరి నుంచి అన్నీ మంచి రోజులే. ఆ టైములో ప్రయత్నిస్తే అన్ని పనులు సానుకూలంగా జరిగి పోతాయని ఆశ..."

"ఇంకేం. ధైర్యంగా ఉండు ఏం రాశి నీది."

"మేషం."

"నాది మీనం. నీది మేషం. ఇద్దరం మంచి లక్కుల్లోనే ఉన్నాం."

* * *

"గుడ్‌మార్నింగ్ ఫ్రెండ్స్. ఐ వాంట్ ఓపెన్ ఎ కరెంట్ ఎకౌంట్..." అంటున్న వ్యక్తిని చూసి గుండె ఆగినంత పనయింది నాకు. ఎంత తీవి ఏమి టర్నా. ఎలా మారిపోయాడు.

"శేష...ద్రీ..." చాలా బరువుగా వచ్చాయి నా నోట్లోంచి మాటలు.

"ఎస్. ది సేమ్ శేషాద్రి. హూ పర్కోడ్ హియర్. నౌ. ది మానేజింగ్ పార్ట్నర్ ఆఫ్ లీల ఏజన్సీస్."

"అంటే. మేము విన్నది నిజమేనా."

"సెంట్ పర్సెంట్ ట్రూ. ఇట్ ఈజ్ ఎ ఫాక్ట్."

ఇక రామారావు సంగతే కోలుకునే టట్లోనే లేదు. శేషాద్రి నాలుగు నెలల క్రితం ఉద్యోగం మానేసి వెళ్ళిపోయాడు. నెల రోజుల క్రితం లీల ఉద్యోగం మానేసింది. తరవాత ఒక గాలివార్త. ఇద్దరూ ఘనంగా పెళ్ళి చేసుకున్నారని.

"కాస్త నీ ఇంగ్లీషు కట్టి పెట్టి వివరంగా చెప్పు. ప్లీజ్..." రామారావు అభ్యర్థనగా అడిగాడు.

"సరిగా నాలుగు మాసాల క్రితం ఒక పాతిక వేలు ఇచ్చి నన్ను దుబాయికి పంపింది మిస్ లీల. అక్కడ నుంచి సరుకులు తీసుకొచ్చి మూడు రెట్ల లాభానికి అమ్మాను. మళ్ళీ వెళ్ళి వచ్చాను. ఈ సారి లాభాలు మరింత పెరిగాయి. ఇక్కడే లీలా ఏజన్సీస్ అని టి.వి., టేప్‌రికార్డర్లు, కాసెట్లు, బిజినెస్ పెట్టాము. అది కాకుండా ఒక లెండింగ్ లైబ్రరీ. అది రోజు రోజుకీ పెరుగుతూంది. ఇప్పుడు నా దగ్గర కనీసం పది మంది పని చేస్తున్నారు. ఇంకా మన బ్యాంక్ ఏదైనా పెట్టుబడి పెడితే మా బావ మరిది పేరిట ఒక ఆటోమొబైల్ వర్క్‌షాప్ పెట్టేద్దామని వచ్చాను. అలా బ్యాంకు ఇవ్వకపోయినా నష్టమేది లేదు."

ఇక మిగతా విషయాలు నా కర్థ మయాయి. లీల నిజంగా అసాధ్యురాలు. నాతో అభిప్రాయాలు చెప్పింది. అలా ఎంతో మందితో చెప్పిందని తెలిసింది. అందరూ ఆలోచించి చేస్తామన్న వాళ్ళే. అందుకే శేషాద్రిని ఎన్నుకుంది. నిజానికి శేషాద్రి అంత చురుకుదనం నాలో ఎక్కడ ఉంది? మనిషికూడా లక్షణంగ ఉంటాడు.

"రామారావ్. లీలగార్ని ఒక్కసారి కలుసుకుని కంగ్రాట్స్ చెబుదామా?"

"తప్పకుండా. ఒక మంచి రోజు చూసి."

"ఛ.. దానికెందుకురా. ఈ రోజే పోదాం పద."

*